# ADHIVASI AAROGYAM



## ఆదివాసీల ఆరోగ్యానికి రక్ష

- గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడమే లక్ష్యం
- 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్ల నియామకం
- సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు

## ఆదివాసీల ఆరోగ్యానికి రక్ష

- గిరిజన విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించడమే లక్ష్యం
- 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియామకం
- సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, యాప్‌ను విడుదల చేస్తున్న మంత్రి నక్కా ఆనందబాబు, చిత్రంలో ఎమ్మెల్యే మోదుగుల, ఎమ్మెల్సీ రామకృష్ణ

**ఆంధ్రజ్యోతి, గుంటూరు :** రాష్ట్రంలో ఆదివాసీల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సాంఘిక, గిరిజన శాఖ మంత్రి నక్కా ఆనందబాబు తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని గిరిజన గురుకుల పాఠశాలలో 'ఆదివాసీల ఆరోగ్యం' ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గుంటూరులోని ఏటీ అగ్రహారం 13వలైనులోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన 'స్పర్శ్' మొబైల్ యాప్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరైన వైద్యం, పోషకాహారం, పరిశుభ్రమైన పరిసరాల అందజేయడం ఆదివాసీ ఆరోగ్యం కార్యక్రమం లక్ష్యమన్నారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు జరిపి వారిలో తీవ్రమైన వ్యాధులు, జబ్బులు ఉన్న వారికి ఆసుపత్రులలో మెరుగైన సదుపాయాలు అందజేయడం, పోషకాహార లోపంతో బాధపడే విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం, రోజు మందులు అందజేస్తున్నట్లు మంత్రి వివరించారు. రాష్ట్రంలో సుమారు 565 గిరిజన పాఠశాలలో హెల్త్ వాలంటీర్లను నియమించి వారి ద్వారా విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు, పోషక విలువలతో కూడిన ఆహారం అందజేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

రోజు సంబంధిత హెల్త్ వాలంటరీ పర్యవేక్షించి వారి యొక్క సమాచారాన్ని 'స్పర్శ్' అను మొబైల్ యాప్ ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేస్తారని మంత్రి వివరించారు. కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేటు పాఠశాలలకు దీటుగా నేడు ప్రభుత్వం సంక్షేమ గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్యనందించడంతో పాటు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆదీవాసిలు మౌలిక సదుపాయాలకు దూరంగా పేదరికంలో జీవనం గడుపుతున్నారని, వారిలో చదువు, ఆరోగ్య సూత్రాలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ మేధస్సు, ఆరోగ్యం రెండూ ఉంటేనే దేశం బాగుపడుతుందన్నారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ కమిషనర్ పద్మజ, గిరిజన గురుకుల పాఠశాలల సెక్రటరి వాసు, డీఎస్పీ సరిత తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు.

# ADHIVASI AAROGYAM

## ఆదివాసీల సంక్షేమమే లక్ష్యం

### మంత్రి ఆనందబాబు



స్పర్శ్ మొబైల్ యాప్‌ను ప్రారంభిస్తున్న మంత్రి నక్కా ఆనందబాబు, ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ

**కొరిటెపాడు (గుంటూరు):** ఆదివాసీల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు స్పష్టం చేశారు. స్థానిక ఏటీ అగ్రహారంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 'ఆదివాసీ ఆరోగ్యం' కార్యక్రమంకు సంబంధించిన స్పర్శ్ మొబైల్ యాప్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆనందబాబు మాట్లాడుతూ గిరిజన పాఠశాలలు, గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించే లక్ష్యంతో ఆదివాసీ ఆరోగ్యం కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ కమిషనర్ పద్మ మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ సంక్షేమ గురుకుల పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. ఎమ్మెల్సీ ఎ.ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ ఆదివాసీలు ఆరోగ్యంగా ఎదగాలి, ఆనందంగా చదవాలని అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి మాట్లాడుతూ వ్యాధులు సంక్రమించిన తర్వాత కంటే వ్యాధులు రాకముందే పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కోన శశిధర్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఆరోగ్యం తమ హక్కుగా భావించాలన్నారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, షూలు పంపిణీ చేసి, పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. రాష్ట్ర గిరిజన గురుకుల పాఠశాలల కార్యదర్శి వాసు, వెస్ట్ డీఎస్పీ సరిత, గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు.

# ADHIVASI AAROGYAM





**GOVERNMENT OF ANDHRA PRADESH**
**ABSTRACT**

Tribal Welfare Department – Health – "Aadivaasi Aarogyam" – Positioning of Health Volunteers, Web, Mobile, applications through service outsourcing mode in TW Educational Institutions and providing special diet and medication to the students identified with anaemia – Administrative sanction – Orders – Issued.

-----------------------------------------------------------------------------------------------

**Tribal Welfare (Education) Department**

**G.O.MS.No. 60** **Dated: 14-07-2017**

**Read:-**

Proposal from Spl. Commissioner of Tribal Welfare, Vijayawada, COTW-18/3/2017-APO-COTW, Dt.10.06.2017.

**ORDER:**

In the reference read above, the Spl. Commissioner, Tribal Welfare has stated that as per the instructions from Govt. of India, a rapid screening is taken up in Tribal Welfare Educational Institutions. As per the survey, the percentage of conditions identified to 54%, whereas the maximum referrals are 3% and around 76% of the tribal children/students are anaemic. The tribal children are mostly suffering from club foot, cognitive delay, convulsive disorders, congenital heart diseases, dental conditions, cleft lip & palate etc.

2. The Spl. CTW has stated that every year there are several incidents of tribal deaths in the agency areas of Andhra Pradesh due to various health reasons. One of the major reason for the death of the ST students studying in Tribal Welfare Educational Institutions is due to various types of anaemia viz., 23 % children are critical anaemic (i.e., <8 mg) and 76% children are anaemic (i.e.,>8mg<12mg).

3. There are no regular point person entrusted to look after the health of the boarders/ students, there is every need to deploy a dedicated functionality in every institution to look after the health of the poor tribal students who have been found to be suffering with anaemia and related ailments.

4. Further, the Spl. CTW has stated that since there is no provision to position the functionaries for the above purpose in the institutions on regular basis, it is prudent to rope in a knowledge partner to outsource the services regarding regular screening of the students, identification of the anaemic and referral cases, tracking of the health record, monitoring of the consumption of special diet and also medication of the student.

5. The Spl. CTW has stated that since the above program is very much essential and crucial to combat against the reported deaths of the ST students in the TW Educational Institutions due to anemic problems to build the confidence of the tribal community on the residential education of the Tribal welfare department, the Spl. Commissioner of TW, Vijayawada has requested the Government to accord sanction to take up the project i.e."Adivasi Aarogyam" and take necessary action for implementation of the said project through the knowledge partner as per procedure for taking services on outsourcing basis. She has stated that the tracking and monitoring shall be done through web portal and mobile app regularly

6. The Spl. CTW has further stated that the budgetary requirements for the above project will be met from the funds available in the relevant heads. She has also stated that a proposal for the financial support was also submitted to the Govt. of India under CASDS and the orders are awaited.

7. In view of the above, Govt. after careful examination of the proposal, hereby accord sanction to the Spl. CTW to take up the project "Aadivaasi Aarogyam" in the interest of ST students and to take necessary action for implementation of the said

project through the Knowledge Partner as per procedure for taking services on outsourcing basis.

8. The expenditure shall be met from the relevant heads.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

R.P. SISODIA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT (TW)

To
The Spl. Commissioner of Tribal Welfare,
A.P., Vijayawada.
**Copy to:**
P.S. to the Hon'ble Minister (SWE & TWE) A.P.
P.S.to Prl. Secretary (TW)
PA to Joint Secretary (TW)
SF/SCs.

//FORWARDED BY ORDER//

SECTION OFFICER